# కమాండర్ టు క్యాబినెట్.. 7

నేడు సీతక్క జన్మదినం ప్రత్యేకం..



మంత్రి సీతక్క ప్రస్థానం ఇదీ..

ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
బుధవారం । 9 । జూలై । 2025 పేజీలు 8



# అమ్మ రాసిన మరణ శాసనం

## కన్నపేగును గొంతునులిమి చంపిన తల్లి

### చిన్నారి శివాని మృతికేసులో వీడిన మిస్టరీ

### కోర్టులో హాజరుపర్చిన పోలీసులు

**అమ్మదనంలోని కమ్మదనాన్ని పూర్తిగా ఆస్వాదించ లేదు. గుండెకు హత్తుకుని మమతాను రాగాలను పంచాల్సిన అమ్మ హృదయం కఠినంగా మారింది. క్షణికావేశం ఆమెను నిలువునా.. విచాక్షణను కోల్పోయేలా చేసింది.. కేవలం భర్త మందలించాడనే కారణం... తన చేజేతులా ఇంటిదీపాన్ని ఆర్పేసుకునేలా చేసింది. సంచలనం రేకెత్తించిన ఈ కేసులో తల్లే నిందితురాలని పోలీసులు తెలిపారు. ఈ దారుణాన్ని నిజామాబాద్ జిల్లా వాసులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఆ మేరకు గోను గొప్పుల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.**

భీమ్ గల్ సీఐ సత్యనారాయణ గౌడ్ తెలిపిన సంఘటన వివరాల ప్రకారం..

గ్రామానికి చెందిన గంగోని మల్లేష్, సిరసు రమ్య భార్యాభర్తలు.. రమ్య తాగుడికి బానిసైంది. తన 5 నెలలు చిన్నారి శివానిని పట్టించుకోవడం లేదని ఆదివారం మందలించాడు. అనంతరం రోజూ మాదిరిగానే పని నిమిత్తం బయటకు వెళ్ళాడు. కూతురి కారణంగా భర్త తనను మందలించడన్న కోపంతో పసికందును గొంతునులిమి హతమార్చింది. ఈ ఘటనపై భర్త మల్లేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన పోలీసులు మంగళవారం పారిపోతుండగా రమ్యను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం విచారించగా నేరాన్ని అంగీకరించిందని వారు తెలిపారు. నిందితురాలిని అరెస్ట్ చేసి ఆర్మూర్ కోర్టులో హాజరుపరిచినట్లు సీఐ సత్యనారాయణ గౌడ్ తెలిపారు. – (భీమ్ గల్ జూలై 8 ప్రజాజ్యోతి)



# పథకాల అమలు తీరుపై కలెక్టర్ సమీక్ష

## ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల ప్రగతిపై నిరంతర పర్యవేక్షణ

**నిజామాబాదు అర్బన్ ప్రజా జ్యోతి జులై 08:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలులో లక్ష్యాల సాధన కోసం నిరంతర పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. మంగళవారం ఆయన బోధన్ మున్సిపాలిటీని సందర్శించారు. పట్టణంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, వన మహోత్సవం, సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం చేపడుతున్న ముందస్తు చర్యలు, ప్లాట్ల క్రమబద్దీకరణ దరఖాస్తుదారులకు ప్రొసీడింగ్ ల జారీ తదితర అంశాలపై బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో తో కలిసి అధికారులతో సమీక్ష జరిపారు. ఒక్కో వార్డు వారీగా ఆయా కార్యక్రమాల అమలు తీరును, సాధించిన ప్రగతిని సమీక్షిస్తూ, అధికారులకు సూచనలు చేశారు. పేదలకు సొంత ఇంటిని సమకూర్చాలని ప్రభుత్వం ఉదాత్తమైన ఆశయంతో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ళ పథకంలో అలసత్వానికి తావులేకుండా లక్ష్య సాధన కోసం అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు. ఇల్లు మంజూరైన లబ్దిదారులు అందరూ తప్పనిసరిగా ఇళ్ళను నిర్మించుకునేలా చూడాలన్నారు. నిర్మాణ పనులు చేపట్టే విషయంలో లబ్దిదారులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే, క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, లబ్దిదారులకు అవసరమైన తోడ్పాటును అందించాలని వార్డు అధికారులను ఆదేశించారు. ఆర్థిక స్థోమత లేని వారికి మెప్మా ద్వారా రుణాలు ఇప్పించాలని, వాటిని ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల కోసం వినియోగించేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలన్నారు. తదుపరి సమీక్ష నాటికి ఇళ్ళ నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించాలని అన్నారు. చిత్తశుద్ధితో కృషిచేస్తూ, లబ్దిదారులకు ప్రోత్సాహం అందిస్తే తప్పనిసరిగా వారు ఇల్లు నిర్మాణం కోసం ముందుకు వస్తారని సూచించారు. తిరిగి చెల్లించాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి దశల వారీగా రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందని, అంతేకాకుండా ఉచితంగా ఇసుక సరఫరా, డ్వాక్రా, మెప్మా ద్వారా రుణ సదుపాయం కల్పిస్తుండడం వంటి అంశాలను వివరిస్తూ లబ్దిదారులు ఇల్లు నిర్మించుకునేలా చూడాలని, తద్వారా ప్రభుత్వ సంకల్పం నెరవేరేందుకు దోహదపడాలని కలెక్టర్ సూచించారు. ఆయా వార్డులలో నెలకొని ఉన్న పరిస్థితులపై వార్డు ఆఫీసర్లకు పూర్తి అవగాహన ఉండాలని, అప్పుడు సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయగలుగుతారని అన్నారు.

కాగా, పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తూ చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం అయ్యేలా ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు. నర్సరీల్లో మొక్కలు పంపిణీకి సిద్ధంగా ఉంచాలని, వాటిని నాటి పరిరక్షించేలా అనువైన ప్రాంతాలను గుర్తించాలని సూచించారు. మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో, వాటిని సంరక్షించే విధంగా పకడ్బందీ చర్యలు చేపట్టడం కూడా అంతే ముఖ్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. గత సీజన్ లో నాటిన మొక్కల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎక్కడైనా మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్తగా మొక్కలు నాటాలని అన్నారు. నిర్దేశిత లక్ష్యానికి మించి మొక్కలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. మొక్కలను ఆయా కేటగిరీలుగా విభజిస్తూ, పూలు, పండ్ల మొక్కలను నివాస గృహాల కోసం పంపిణీ చేయాలని, మూడు మీటర్ల వరకు ఎత్తు కలిగిన మొక్కలను అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్ ల కోసం వినియోగించాలని తెలిపారు. నాటిన ప్రతి మొక్క బతికేలా పక్కాగా సంరక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులను, ప్రజాప్రతినిధులను, అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలని, పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు.

వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, నివాస ప్రాంతాల నడుమ ఖాళీ ప్రదేశాలలో నిలువ నీరు ఉండకుండా చూడాలని అన్నారు. దోమల వ్యాప్తిని నిరోధించేందుకు మురికి గుంతలలో ఆయిల్ బాల్స్ వేయాలని, మంచినీటితో కూడిన వనరులలో గంబుషియా చేప పిల్లలు వదలాలని సూచించారు. ప్రతి శుక్రవారం అన్ని నివాస ప్రాంతాల్లో, వ్యాపార వాణిజ్య సంస్థలలో విధిగా డ్రై డే పాటించేలా చూడాలన్నారు. ఎక్కడైనా టైఫాయిడ్, మలేరియా, డెంగీ, విష జ్వరాలు వంటి పాజిటివ్ కేసులు నమోదు అయితే, పరిసర ప్రాంతాల్లో దోమల నివారణ మందులు పిచికారీ చేయించాలని, స్థానికుల బ్లడ్ శాంపిల్స్ సేకరించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరిపించాలని, అవసరమైన వారికి చికిత్సలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్లాట్ల క్రమబద్దీకరణ కోసం నిర్ణీత రుసుము చెల్లించిన వారికి త్వరితగతిన ప్రొసీడింగ్ లు అందించాలని, అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని సూచించారు.

సమీక్ష అనంతరం కలెక్టర్ బోధన్ పట్టణంలోని పాండుఫారం తర్వాను సందర్శించి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులను కలిశారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన ఇళ్ళను నిర్మించుకోవాలని, అవసరమైన తోడ్పాటును అందిస్తామని భరోసా కల్పించారు. కలెక్టర్ వెంట జిల్లా మలేరియా నియంత్రణ విభాగం అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్, బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ తదితరులు ఉన్నారు.



## మహిళా శక్తి కార్యక్రమంలో డిపిఎం సంధ్యారాణి

**ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి** ఇందల్వాయి మండలంలో ఈ రోజు ఇందిరా మహిళా శక్తి సంబరాలు జరుపుకోవడం జరిగింది ఇందులో భాగంగా మండల సమాఖ్య ప్రత్యేక సమావేశం పండగ వాతావరణం లో ఏర్పాటు చేసి ఇందిరా మహిళా శక్తి లో భాగంగా గత సంవత్సరం చేసిన పనులు మరియు 2025-26 లో చేయవలసిన పనులు చర్చించడం జరిగింది. అనంతరం సంధ్యారాణి మాట్లాడుతూ మహిళ శక్తి అంటే ఇంటికి పరిమితం కాదు అని ఆమె అన్నారు ప్రతి విషయంలో మహిళ ముందుండి నడిపించాలని ఆమె కోరారు వారికి ఇచ్చిన బాధ్యతలు సక్రమంగా నిర్మించుకొని వారు చేసే ప్రతి పనిని పర్యవేక్షించుకోవాలని ఆమె అన్నారు సంఘంలో గౌరవం నిలిపింది అంటే కేవలం మహిళా శక్తి అని ఆమె గుర్తు చేశారు ఈ సంవత్సరం చేసిన పనుల కంటే తిరిగి వచ్చే సంవత్సరం రెండింతలుగా చేసి చూపించాలని ఆమె కోరారు స్కూల్ యూనిఫామ్ కుట్టించి ఆక్టివ్ గా పాల్గొన్న వారికి, గ్రామ సంఘం గత సంవత్సరం ఎక్కువ లాభాలు తీసుకు వచ్చిన వారికి, %ూఌరాజ% ఆక్టివ్ చైర్మన్ గారికి, గత సంవత్సరం బ్యాంక్ లింకేజీ లో 100% సాధించిన వారికి మీరు చేయించిన సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డీపీఎం సంధ్యారాణి ఏపిఎం సీసీలు ఉదయ్ అనురాధ గోవింద్ మండల సమాఖ్య అధ్యక్షురాలు కార్యదర్శి సి ఎ లు ఎమ్మెస్ ఓబి తదితరులు పాల్గొన్నారు.



## తపస్ సభ్యత్వ నమోదు

**కమ్మర్ పల్లి జులై 8,ప్రజా జ్యోతి** కమ్మరపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో తపస్ ఉపాధ్యాయ సంఘంకమ్మర్పల్లి ఆధ్వర్యంలో ఈరోజు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కమ్మర్పల్లి మండల తపస్ అధ్యక్షులు సల్లూరి కిషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి జి హెచ్ఎం లకు బదిలీలుమరియు స్కూల్ అసిస్టెంట్లకు పిజిహెచ్ఎంలుగా ప్రమోషన్లు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయక్యాడర్ వారి బదిలీలు మరియు ప్రమోషన్ల కూడినటువంటి షెడ్యూల్ ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కమ్మరపల్లి మండల తపస్ కార్యదర్శి రమేష్ డివిజన్ కార్యదర్శిలు శంకర్ ఆనంద్ మరియు మారుతి బషీరాబాద్ గెజిటెడ్ హెడ్మాస్టర్ గంగాధర్ ఉపాధ్యాయ సభ్యులు పాల్గొన్నారు





## బస్ స్టాండ్‌లో ఇలా.. నడిచేది ఎలా..

**భీమ్ గల్ జూలై 8 ప్రజాజ్యోతి** చిన్నపాటి వర్షానికే భీమ్ గల్ బస్ స్టాండ్ ఆవరణలో గుంతలు ఏర్పడి నీరు నిండాయి. బస్సుల రాకపోకల వల్ల గుంతలు కాస్త పెద్దగా మారి బస్సులునిలపడానికిఇబ్బందకలిగిస్తున్నాయి. పాదచారులు నడవాలంటే జంకుతున్నారు. బస్సు ఎక్కడానికి దిగడానికి కూడా ప్రయాణికులు నానా తంటాలు పడుతున్నారు.అధికారులు చొరవ తీసుకొని మోరం పోయించి చదును చేయించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# ఈవీఎం గోదాం సీసీ కెమెరా తనిఖీ

**కామారెడ్డి ప్రతినిధి జూలై 8. (ప్రజాజ్యోతి)** సాధారణ తనిఖీలో భాగంగా ఈ.వి. ఎం. గోదామును పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు మంగళవారం ఈ.వి.ఎం. గోదామును సందర్శించి సిసి కెమెరా ను మరియు ఇతర భద్రత అంశాలను పరిశీలించి సాధారణ తనిఖీలో భాగంగా మంగళవారం ఇవిఎం గోదాంను తనిఖీచేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, ఆర్డీఓ వీణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అనీల్ నాయబ్ తహసీల్దార్, తదితరులు ఉన్నారు.



# సభ్యత్వం తీసుకోవాలి

**కామారెడ్డి ప్రతినిధి జూలై 7. (ప్రజాజ్యోతి)** ఇందిరా మహిళా శక్తిలో భాగంగా కామారెడ్డి మండల సమాఖ్య ప్రత్యేక సమావేశం మంగళవారం ఏర్పాటు చేసుకోవడం జరిగింది ఈ యొక్క సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాగ్వ%శీ%న్ హాజరైనారు. కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ మహిళా శక్తిలో భాగంగా ప్రతి 18 సంవత్సరాలు నిండిన మహిళ సంఘం నందు సభ్యత్వం తీసుకోవాలి తీసుకునేలా సిబ్బంది చూసుకోవాలని సూచించారు అదేవిధంగా ప్యాడి కొనుగోలు కేంద్రాలు ఈసారి బాగా చేశారు. ఇక ముందు కొనుగోలు కేంద్రాలు పెరుగుతాయి ఇంకా బాగా పనిచేయాలని తెలియజేశారు ముఖ్యంగా బ్యాంకు లింకేజీ టార్గెట్ ను 100% పూర్తి చేయాలని సూచించారు మరియు డ్రోన్ ఏర్పాటు చేసుకొని వ్యవసాయ సంబంధ ఎరువులు మరియు పురుగు మందులు పిచికారు చేసుకోవాలని తెలియజేశారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణం మండల సమాఖ్య వారు పర్యవేక్షించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చందర్, డిఆర్డిఓ సురేందర్, మండల ప్రత్యేక అధికారి తిరుమల ప్రసాద్, డిపిఎం ఫైనాన్స్ రాజయ్య, ఎంపీడీవో ఎఫ్సిబా, మండల సమాఖ్య ఏపీఎం మోహిజ్, సీసీలు విశ్వనాథం, అంజాగౌడ్, స్వరూప,సంజీవులు, వివో ఏలు మండల సమాఖ్య పాలకవర్గం అధ్యక్షులు గోదావరి,కార్యదర్శి సరస్వతి, కోశాధికారి పూజా, గ్రామ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# పోలీస్ కళాబృందం... అవగాహన సదస్సు

**ఏర్గట్ల జులై 08: (ప్రజాజ్యోతి)** మండలకేంద్రంలో నిజామాబాద్ పోలిస్ కళా బృందం ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలు,గంజాయి, హెల్మెట్ ధరించడం, సైబర్ క్రైం గురించి మంగళవారం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్గట్ల ఎస్సై పడాల రాజేశ్వర్ మాట్లాడుతూ%ొ% యువకులు గంజాయికి,మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ను ధరించి రోడ్డు ప్రమాదాల నుండి తమను తాము కాపాడుకోవాలని సూచించారు. సైబర్ క్రైం లో భాగంగా ప్రజలు అప్రమత్తతో ఉండాలని,ఫోన్ కు వచ్చే అనవసర మెసేజ్ లను,లింక్ లను ఓపెన్ చేయవద్దని,అలా చేస్తే తమ బ్యాంక్ ఖాతా ఖాళీ అయ్యే ప్రమాదం ఉందని అన్నారు. ఎవరైనా సైబర్ నెరగాళ్ల వలలో చిక్కుకుంటే వెంటనే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగలరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్, ఏర్గట్ల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# నూతన బ్రేకర్లను ప్రారంభించిన ఎస్ఈ

**రెంజల్, జులై 08(ప్రజాజ్యోతి):** రెంజల్ మండల కేంద్రం లో గల రెంజల్ 33/ 11 కేవీ సబ్ స్టేషన్ ఆవరణలో సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీర్ ఆర్. రవీందర్ నూతన బ్రేకర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీర్ ఆర్. రవీందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులు వ్యవసాయ రంగంలో అభివృద్ధి చెందేవిధంగా అన్ని సదుపాయాలు కల్పిస్తున్న నేపథ్యంలో రైతుల పంట పొలాలకు నిరంతరము విద్యుత్తు అందించడంలో పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. గతంలో రెంజల్ 33/ 11 కెవి సబ్ స్టేషన్ పరిధిలో కొన్ని అనివార్య కారణాల వలన రెండు గ్రామాలకు కలిపి ఒకే బ్రేకర్ ను బిగించడంతో వ్యవసాయ సాగుబడి చేసే రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఈ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి చేర్చి ఒకే గ్రామానికి ఒకే బ్రేకర్ ను అమర్చి వ్యవసాయదారులకు నిరంతరము విద్యుత్తు అందించడం జరుగుతుందని గుర్తు చేశారు. నూతన బ్రేకర్లను ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీర్ ను 33/11 కెవి సబ్ స్టేషన్ సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఈఈ ఎండి. ముక్తార్, డిఈఈ వెంకటరమణ, ఎడిఈ తోట రాజశేఖర్, ఏఈ మగ్దుం అలీ, సబ్ ఇంజనీర్ భూమేష్, ఎల్ ఐ గోపీచంద్, ఎస్ బి ఈ అజార్, లైన్ మెన్ శ్రీధర్ రెడ్డి, దేశాయిపేట్ అశోక్, శ్రీనివాస్, మగ్దూమ్, సబ్ స్టేషన్ సిబ్బంది సాయగౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## మండల ప్రత్యేక అధికారికి ఘన సన్మానం

**బోధన్ జూలై 08.(ప్రజాజ్యోతి)** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల అభివృద్ధి ప్రత్యేక అధికారిగా టి.రవి కుమార్ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు, పీఆర్టీయు నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శివలింగ్ గాలప్ప, ఎంపీఈఓ మన్మోహన్ శాస్త్రి, పీఆర్టీయు రెంజల్ మండల అధ్యక్షుడు తాళ్ళ సోమలింగం గౌడ్, పీఆర్టీయు ఎడపల్లి మండల అధ్యక్షుడు చెల్లడి సాయిరెడ్డి, మండల ప్రజా పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.



## నూతన ఎస్సైని కలిసిన బిఆర్ఎస్ నాయకులు

**ఏర్గట్ల జులై 08: (ప్రజాజ్యోతి)** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన పడాల రాజేశ్వర్ ని మంగళవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది, ఈ సందర్భంగా పూర్ణానంద మాట్లాడుతూ.... ఏర్గట్ల మండలంలో శాంతి భద్రత విషయంలో నూతన ఎస్సై పదవి బాధ్యతలు చేపట్టిన పడాల రాజేశ్వర్ కు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రాజపూర్ణానంద%శీ% జనరల్ సెక్రెటరీ బద్దం శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు జక్కని మధు, అంజిరెడ్డి, మార్ నరేష్ ,లక్క%శీ% నరసయ్య,గంగారం,భాను ప్రసాద్ జైనోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## నడిరోడ్డుపై గుంతలు పూడ్చండి

**ప్రజా జ్యోతి-బిక్కనూర్** బిక్కనూరు మండలం నుండి పెద్ద మల్లారెడ్డి గ్రామానికి వెళ్లే రోడ్లలో గుంతలు ఏర్పడ్డాయి. గత రోజుల నుండి వాహనదారులు గుంతలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెద్ద మల్లారెడ్డి గ్రామం నుండి బిక్కనూర్, కామారెడ్డి రోజు వందలాది మంది వెళ్తుంటారు. రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనదారులు గుంతలు కనబడక ప్రమాదాల బారిన పడ్డారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని గుంతలను పూడ్చాలని వాహనదారులు కోర్చున్నారు.





# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డ్రైడే

**రామారెడ్డి జూలై 8 ప్రజా జ్యోతి** రామారెడ్డి ప్రభుత్వ దావఖన యందు డ్రైడే ఫ్రైడే నిర్వహించిన మండల స్పెషల్ అధికారి సంజయ్ కుమార్, వైద్యాధికారి డాక్టర్ సురేష్ దావఖన పరిధిలో గల సబ్ సెంటర్లో గల ఇండ్లలో ఫ్రైడే ఫ్రైడేనిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా సబ్ సెంటర్ పరిధిలో గల ఇండ్లలో కి వెళ్లి వారి యొక్క చుట్టూ పరిసరాలను మరియు నీటి కుండలను , డ్రైనేజీలను పరిశీలించడం జరిగింది.అనంతరం

**వైద్యాధికారి డాక్టర్ సురేష్ మాట్లాడుతూ..!**

నీటి నిల్వ ఉండకుండా చుట్టుపక్కల జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపాడు , నిల్వ ఉన్న నీటిలో దోమ లార్వా ఉత్పత్తి చేయడం వల్ల దోమలు ఎక్కువగా అవుతాయి ఎక్కువగా అవుతాయి తద్వారా మలేరియా డెంగ్యూ విష జ్వరాలు వస్తాయి కాబట్టి ప్రతి ఒక్కరు ఈ యొక్క జాగ్రత్తలు పాటించాలని తెలపడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి

**సంజయ్ కుమార్ మాట్లాడుతూ..!**

సెక్రెటరీ క్రాంతి కుమార్ రామారెడ్డి లో ప్రతి వీధిలో నీటి నిల్వ ఉండకుండా డ్రైనేజీ వ్యవస్థ బాగుండేటట్టు చూడాలని, మంచినీటి ట్యాంకులలో బ్లీచింగ్ పౌడర్ చేయించాలని సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తిరుపతి మరియు వైద్యాధికారి డాక్టర్ సురేష్ గ్రామ సెక్రెటరీ క్రాంతి



కుమార్, జూనియర్ అసిస్టెంట్ ప్రసాద్, ఏఎన్ఎం మహేశ్వరి, ఆశాలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం

**రాజంపేట జూలై 8 (ప్రజా జ్యోతి)** ప్రతి నెల పౌర్ణమి నాడు సాయిబాబా మందిరం వద్ద నిర్వహించబడే సాయి అన్న ప్రసాద కార్యక్రమం ఈ నెల ఆషాఢ మాసం గురువారం, గురు పౌర్ణమి పర్వదినం సందర్భంగా భక్తిశ్రద్ధలతో జరగనుంది. రాజంపేట మండల కేంద్రంలోని దాదాపు అన్ని దేవాలయాల పూజారులందరికి ఏ భేదభావం లేకుండా సేవలందిస్తూ, పూజా కార్యక్రమాల్లో పాల్గొంటూ, సత్సంప్రదాయాలను చాటుతున్న కాచాపురం గౌరి నాథ్ శర్మ ఈసారి కూడా అన్న ప్రసాద వితరణ చేపడుతున్నారు. అన్న ప్రసాద సేవ ప్రారంభమైన నాటి నుండి వస్తు రూపంలో, డబ్బు రూపంలో సహకారం అందిస్తున్న దాతలందరికీ శ్రీ వరసిద్ధి వినాయకుడు, సాయి నాథుడు ఆయురారోగ్య ఐశ్వర్య సంపద ప్రసాదించాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శ్రీ సాయి అన్న ప్రసాద సేవా సమితి ప్రతి ఒక్కరిని ఈ కార్యక్రమానికి హాజరై భక్తి భావంతో పాల్గొని, సద్గురువులకు నమస్కరించి, ప్రసాదం స్వీకరించాలని కోరుతోంది. దాతల సహకారం, పూజారుల సేవాభావంతో ఈ కార్యక్రమం ప్రతి నెల విజయవంతంగా కొనసాగుతోంది.



## సీసీ కెమెరాల పరిశీలన

**రామారెడ్డి జూలై 08 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని జగదాంబ తండా లో మంగళవారం సీసీ కెమెరాలను పరిశీలించారు. గతంలో చెడిపోయిన నాలుగు కెమెరాలను పునరుద్ధరించడంతోపాటు మరో నూతన కెమెరా ను బిగించడం జరిగిందని, అదేవిధంగా ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు బిగించుకోవడం వల్ల నేరాలను తగ్గించవచ్చని తెలిపారు.

## మాజీ వైస్ ఎంపీపీ ఇల్లు కూల్చివేతపై ఎమ్మెల్యేకు సంబంధం లేదు

**ఎమ్మెల్యేపై అనుచిత వాఖ్యలు చేస్తే సహించం**

**మండల అధ్యక్షులు కె. సాయిబాబా**



**ఎల్లారెడ్డి జూలై- 8(ప్రజా జ్యోతి)**
మాజీ వైస్ ఎంపీపీ నర్సింలు కూల్చివేతపై ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఎలాంటి సంబంధం లేదని ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కుర్మ సాయిబాబ అన్నారు. గురువారం ఎల్లారెడ్డిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపఎంపీపీ నర్సింలు కు సంబందించిన ఇంటి కూల్చివేతకు ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలకు చెందిన నాయకులు ఇల్లు కూల్చివేతపై మొసలి కన్నీరు కరుస్తున్నారని తెలిపారు. నర్సింలు కబ్జా స్థలంలో నివాసం ఏర్పాటు చేసినట్లు సంబంధిత అధికారులు సైతం సదరు వ్యక్తికి అనేకమార్లు నోటీసులు ఇచ్చి కూల్చి వేయడం జరిగింది తప్పా.. తమ పార్టీకి, ఎమ్మెల్యేకు ఎటువంటి సంబంధం లేదన్నారు. నర్సింలు విషయంలో చట్టం తన పని తను చేస్తుందన్నారు. ఇప్పటికైనా ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయడం ప్రతిపక్షాలకు సరికాదని హెచ్చరించారు.స్థానిక సంస్థల ఎన్నికల కోసమే నీచ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి ని అడ్డుకోవడం ఎవరి వల్ల కాదని స్పష్టం చేశారు. కార్యక్రమం లో నాయకులు మాజీ జడ్పీటీసీ సామెల్, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యం, మాజీ జడ్పీటీసీ ఉషాగౌడ్, వెంకట్రాంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్ గౌడ్, తిరుపతి, అజార్, ఆశమొల్ల సాయిబాబు, వహీద్, సంతోష్, నీల రవి, సుకెందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గాదె తిరుపతికి అభినందన

**ఎల్లారెడ్డి జూలై-8(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మండలం మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా నియమితులైన గాదె తిరుపతిని మంగళవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ రావు తన నివాసంలో అభినందించారు. హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో గాదె తిరుపతి ఎమ్మెల్యే మదన్మోహన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన గాయత్రిని శాలువాతో సన్మానించి, అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పేషెటి లక్ష్మీనారాయణ జక్కుల సంతోష్ పాల్గొన్నారు.





## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి :** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-05 మధ్య చదువుకున్న పూర్వ విద్యార్థులు మంగళవారం క్రీ,, శే,,గౌంగ ప్రవీణ్, శ్రీపతి (కర్రే) అశోక్, సున్నం ధర్మపురి మిత్రుల జ్ఞాపకార్థం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 20 వసంతాల తరువాత ఒకరినొకరు పలకరించుకుంటూ మధుర జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులకు పూలమాలవేసి జ్ఞాపికలను అందజేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**రాజంపేట జూలై 8 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారుల రాల వద్దకే వెళ్లి చెక్కుల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా రాజంపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి నేతృత్వంలో కొండాపూర్, ఎల్లారెడ్డి పల్లి, గుండారం, షేర్ శంకర్ తండా, గుడితండా, నడిమి తండా గ్రామాల్లో మొత్తం 15 చెక్కులు పంపిణీ చేశారు. లబ్ధిదారులు తమకు ఇంటివద్దనే చెక్కులు అందించినందుకు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే మదన్ మోహన్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు భీమరి శ్యామయ్య, దేవీసింగ్, శంకరి గారి బాలారాజ్, స్వామి యాదవ్, మదన్, గ్రామాల అధ్యక్షులు సాయిలు, నరేందర్ గౌడ్, సిద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా చంద్రశేఖర్

**కామారెడ్డి టౌన్ జూలై 8. (ప్రజాజ్యోతి)** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) కామారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఎర్రం చంద్రశేఖర్ ను నియమించడం జరిగిందని ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ నియామక పత్రాన్ని ఐవిఎఫ్ సెంట్రల్ అడ్వైజరీ బోర్డు కమిటీ చైర్మన్ గంజి రాజమౌళి గుప్త, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్,రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త లు హైదరాబాద్ లో నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. దేశవ్యాప్తంగా ఉన్న వైశ్యులను ఏకం చేయడం కోసం ఐవిఎఫ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, కామారెడ్డి జిల్లాలో ఐవిఎఫ్ ను బలోపేతం చేసి,పేద ఆర్యవైశ్యులకు అండగా నిలవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్,కోశాధికారి కొడిపాక నారాయణ,రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు కట్ట రవికుమార్,మేడ్చల్ అధ్యక్షులు సంబు పాండయ్య లు పాల్గొనడం జరిగింది.



# ప్రకృతిని పూజించే పండుగ సీత్లా

## వాంసిడో.. కన్నె పిల్లలు ఇచ్చే నైవేద్యం

సీత్లా భవానీ ప్రతిమలను జాజు, పూలు, మామిడాలకులతో అలంకరిస్తారు. ఒకరోజు ముందు జొన్నలు, పప్పుధాన్యాలను నానబెట్టిన చేసిన తయారు చేసిన ఘూగ్రి (గుగ్గిళ్లను) నైవేద్యంగా సమర్పిస్తారు. దీనిని గిరిజనులు వాంసిడో (ప్రాచిన నైవేద్యం)గా చెబుతారు. వాంసిడోను కన్నెపిల్లలు సీత్లా భవానీలకు సమర్పించడం ఆనవాయితీ. అనంతరం యువత మేళతాళాల మధ్య నృత్యాలు చేస్తూ గొర్రెపోతులు, మేకలను బలి ఇచ్చి వాటి పేగులను దేవతా ప్రతిమల నుంచి లుంకడ్యా ప్రతిమ వరకు పరుస్తారు. వాటి మీద నుంచి గిరిజనులు పశు వులను దాటిస్తారు. ఇలా దీనిని దాటుడు పండుగగా పరిగణిస్తారు

**నాగిరెడ్డిపేట్,జులై08(ప్రజాజ్యోతి):** పశుసంపద రక్షణ కోసం, వర్షాలు సకాలంలో కురిసి పంటలు బాగా పండాలని ప్రాచీన కాలం నుంచి జరుపుకునే పండుగ సీత్లా ఉత్సవం. ఈ వేడుకను గోర్‌బంజారాలు ప్రత్యేక భక్తి శ్రద్ధలతో చేపడతారు. వర్షాకాలం ప్రారంభంలో పెద్ద పుషాల కార్తెలో గిరిజన తండాల్లో సీత్లా పండుగ సందడి కనిపిస్తుంది.అన్ని గిరిజన తెగల్లోనూ ఈ పండుగ జరుపుకోవడం విశేషం. స్థానికంగా ఈ పండుగను దాటుడు పండుగ, భవానీ పండుగగా కూడా గిరిజనులు పిలుస్తారు.

-పశుసంపద రక్షణకు పూజలు
-ప్రాచీనకాలం నుంచి తండాల్లో కొనసాగుతున్న ఆచారం
-దాటుడు పండుగగా స్థానికంగా ప్రసిద్ధి
-ఉత్సవాలు చేసేందుకు సిద్ధమైన గిరిజనులు
-ప్రజాజ్యోతి ప్రత్యేక కథనం





**లాళీలతో ముప్పు..**

పశుపోషణకు మారుపేరైన గిరిజనులు పూర్వకాలం నుంచి వందల సంఖ్యలో పశుసంపదను కలిగి ఉండేవారు. పశు వులకు గడ్డి బాగా లభించే ప్రాంతా లను ఎంచుకొని తండాలుగా ఏర్పాటు చేసుకుని గిరిజనులు అక్కడే జీవనం సాగించేవారు. గ్రామాలకు దూరంగా అడవుల్లో నివసించడంతో వాతావరణంలో మార్పులు వచ్చినప్పుడల్లా పశువులు రోగాల బారి న పడేవి.వర్షాకాలం మొదలు కాగానే తండాల్లోని పశువులు వందల సంఖ్యల్లో మరణించేవి. జ్వరం, విరేచనాలు, కాలుడెక్కలు చెడిపోవడం, నోరుచెడి మేత మేయకపోవడం వంటి లక్షణాలతో పశువులు ప్రాణా లు కోల్పోయేవి. ఈ జబ్బులను గిరిజనులు అప్పట్లో లాళీ (గాలికుంటువ్యాధి) గా పిలిచేవారు.

**గిరిజన పెద్ద కలలోకి సీత్లా మాత..**

పశుసంపద మరణిస్తూ బాధపడుతున్న తరుణంలో పూర్వం ఓ గిరిజన పెద్ద కలలోకి గిరిజనుల ఏడుగురు దేవతల్లో చిన్నదైన సీత్లా దేవత కనిపించి తనను పూజిస్తే పశుసంపద దక్కుతుందని చెపపడంతో అప్పటి నుంచి గిరిజనతండాల్లో ఈ పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది.

**హిందూదేవతల సప్త మాతృకలు.. సీత్లామాతలు**

పశుసంపద రక్షణ కోసం గోర్‌బంజారాలు ఏడుగురు దేవతలైన మేరామ, తోళ్జా, మాత్రాల్, కంకాళి, హీంగ్లా, ద్వాళాంగర్, సీత్లా మాతలను పూజిస్తారు. వీరితో పాటు వారికి రక్షణగా ఉండే లుంకడ్యాను సైతం కొలుస్తారు. హిందూ దేవతల సప్త మాతృకలైన బ్రహ్మణి, మహేశ్వరి, కౌమారి, వైష్ణవి, వారాహి, నరసింహి, ఐంద్రిలను సీత్లా దేవతలు పోలి ఉండటం విశేషం.

**ఆకట్టుకునే పూజా విధానం**

వర్షాకాల ఆరంభంలో పునర్వసు (పెద్దపుషాల) కార్తెలో ఏదైనా ఒక మంగళవారం సీత్లా మాతను గిరిజనులు కొలుస్తారు. అన్ని పండుగల వలే ఇళ్లలో కాకుండా తండాకు దగ్గరలో ఉండే చెరువు ఒడ్డున ఈ పూజ చేస్తారు. పొడవాటి రాళ్లతో తయారు చేసిన ఏడు ప్రతిమలను ఒకే వరుసలో ప్రతిష్ఠించి, వాటికి ఎదురుగా వంద అడుగుల దూరంలో లుంకడ్యా ప్రతిమను ఏర్పాటు చేస్తారు.

# మహిళా సంఘాలకు వడ్డీ రాయితీ

## జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్

**నాగిరెడ్డిపేట్,జులై8(ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా మండల పరిధిలో ఉన్న ప్రతి ఒక్క మహిళను భాగస్వామ్యం చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్ అన్నారు.మంగళవారం నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమమే లక్ష్యంగా ఇందిరా మహిళా శక్తి పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. ఇందులో భాగంగా భారీ స్థాయిలో మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇవ్వడంతో పాటు వడ్డీ రాయితీ సైతం మంజూరు చేస్తుందని తెలిపారు.ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత మూడు నెలల వడ్డీని మంజూరు చేసిందని,ప్రస్తుతం గత సంవత్సరం 2024 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు రుణాలను ప్రభుత్వం వడ్డీరాయితి అందించిందని, జిల్లాకు 19 కోట్ల 38 లక్షల రూపాయలు 17 వేల సంఘాలలో ఉన్న లక్షా 78 వేల మహిళా సంఘ సభ్యులకు వడ్డీ రాయితి లబ్ధి చేకురుస్తుందని అన్నారు. ఈ వడ్డీ రాయితిని ఈ నెల 12 నుంచి 18వ తేదీ వరకు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తుందని తెలిపారు. వన మహోత్సంలో భాగంగా జిల్లాలో 12 లక్షల మొక్కలు లక్ష్యంగా ఉండగా అదనంగా 5 లక్షల మొక్కలను పెంచి 17 లక్షల మొక్కలు నాటేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు.తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ క్యాంపస్ బిక్కలో 30,000 మొక్కల నాటందుకు గుంతలు తీశామని ఒకే రోజు 30 వేల మొక్కలను నాటి చరిత్ర సృష్టి స్థానం అని తెలిపారు. అనంతరం మహిళా సంఘ సభ్యులతో కలిసి ఉపాధి హామీ కార్యాలయం ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రభాకర్ చారి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బెస్త శాంత, ఏపీఎం జగదీష్ కుమార్, ఏపీఓ సాయిలు,సీసీలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# మహిళలు వ్యాపార రంగంలో రాణించాలి

**నాగిరెడ్డిపేట్,జులై8(ప్రజాజ్యోతి):** జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులు వ్యాపారం రంగంలో రాణించేందుకు కృషి చేస్తున్నామని, జిల్లాలో రెండు రకాలైన వ్యాపారాల కోసం రెండు మండలాలను గుర్తించి గ్రామ సంఘాల సభ్యుల ఆధ్వర్యంలో వ్యాపారాలు నిర్వహించేందుకు యత్నాలు జరుగుతున్నాయని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు నాగిరెడ్డిపేట మండలంలో రెండు రకాల వ్యాపారాలకు తాండూర్ మాల్తుమ్మెద గ్రామాలను గుర్తించి ఈ ప్రాంతాలలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి పెట్రోల్ బంకు లేదా బాయిల్డ్ రైస్ మిల్ ను ఏర్పాటు చేసి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి తోడ్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. తాండూర్ లో సోలార్ విద్యుత్ కొరకు స్థల పరిశీలన జరిగిందని, మూడు కోట్ల రూపాయలతో ప్లాంట్ ను ఏర్పాటు చేసి ఒక మెగావాట్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో



టీఎస్ రెడ్ కు సాయి బాపూజీ ప్రైవేట్ లిమిటెడ్ సారథ్యంలో ఐదు ఎకరాల స్థలంలో ఈ సోలార్ విద్యుత్ ప్లాంట్ ను ఆగస్టు 15లోగా పిట్లం మండలం అల్లాపూర్, నాగిరెడ్డిపేట మండలం తాండూరులో పూర్తిచేసామని తెలిపారు. పెట్రోల్ బంకులను నసురుల్లాబాద్ నాగిరెడ్డిపేట మండలం ఏర్పాటు చేస్తామని దానికోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. వారి వెంట ఎంపీడీవో ప్రభాకర్ చారి, టీఎస్ రెడ్ కో అధికారులు రమణ, జగదీప్,విద్యుత్ డిఈ విజయ సారథి ఏఈ నాగరాజ్, ఐకెపి ఎపిఎం జగదీష్ కుమార్, సీసీలు దత్తు, శ్రీనివాస్ రెడ్డి,సర్వేయర్ కరుణాకర్ తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యేకు ఆహ్వానం

**ఎల్లారెడ్డి ..** పట్టణంలో ఈనెల 13న నిర్వహించే బోనాల పండుగకు ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు హాజరుకావాలని మంగళవారం ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హైదరాబాదులోని ఎమ్మెల్యే స్వగృహంలో బోనాల పండుగ ఆహ్వాన పత్రికను అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బోనాల పండుగకు తప్పకుండా హాజరవుతానని అన్నారన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, మాజీ ఎంపిటిసి శేఖవత్ అలీ తదితరులు ఉన్నారు.




# టీవీ9 రిపోర్టర్ ప్రసాద్ గుండెపోటుతో మృతి

**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జులై 08** కదిలించే కథనాలను రాసే కలం కన్నీటి చుక్కలను రాల్చుతూ ఒరిగిపోయింది. కుటుంబం దిక్కులేనిది అయింది. యాజమాన్యాలు, ప్రభుత్వాలు చేతులెత్తేశాయి. జై కొట్టిన జనాలు నాలుగు సంతాప సందేశాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసి చేతులు దులుపుకున్నాయి. జర్నలిస్టుల జీవితాలు గాలిలో దీపాలు. భరోసా.. భద్రతలేని ఉద్యోగాలు. భార్యల మీద ఈసమెత్తు బంగారం ఉండదు. అద్దె ఇల్లు.. చనిపోతే శవాన్ని ఎక్కడ ఉంచాలో తెలియని దుస్థితి. సిరిసిల్ల టీవీ9 రిపోర్టర్ ప్రసాద్ శనివారం ఉదయం గుండెపోటుతో కన్నుమూశారు. ఆయన కుటుంబ పరిస్థితి చూస్తే గుండె తరుక్కుపోతుంది. ఇద్దరు అమ్మాయిలు చదువుకుంటున్నారు. ఒక బాబు ఉన్నాడు. వీరి భవిష్యత్ ఏంటో ఆలోచిస్తేనే బాధనిపిస్తుంది. సొంత ఇల్లులేదు. సొంత ఊళ్లో జాగలేదు. సిరిసిల్లలో అద్దె ఇంట్లో జీవనం సాగించిన ఆయన శవం బంధువుల ఇంటికి తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వాహించాల్సిన పరిస్థితి. కొడుకు మృతదేహం వద్ద తల్లి రోదిస్తూ 'కొడుకా ఒక్క రూపాయి సంపాదించుకోలేదు. పూల దండలు సంపాదించుకుంటున్నవారా? కొడుకా.. నీ పిల్లల బతుకు ఏం కావాలిరా.. మాకు అగ్గి పెడుతావనుకుంటే.. మేం నీకు అగ్గిపెట్టాల్సి వస్తుంది కొడుకా..' అంటూ ఏడుస్తుంటే గుండె తరుక్కుపోయింది. జర్నలిస్టు మిత్రులు వృత్తిపరంగా ఒత్తిడికి గురవుతున్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. దిక్కుతోచక తనువు చాలిస్తున్నారు.పాత్రికేయ మిత్రులు, నెలవారీ జీతంలేని జర్నలిస్టులు ఆలోచించాలి. ఇతర ఉద్యోగాలు లేదా వ్యాపారాల్లోకి మారిపోవాలి . భార్యాపిల్లల్ని కాపాడుకోవాలి.

జర్నలిజం తిండి పెట్టదని తెలుసుకోండి. ఆ ఊబి నుంచి బయటికి వచ్చి స్వయం శక్తితో జీవించేందుకు ప్రయత్నించండి. కాసింత గౌరవమైన మిగులుతుంది. కుటుంబాలకు ఆసరాగా నిలుస్తుంది.



# కూలి పనికి వెళ్లి బురదలో కుప్పకూలి ఊపిరాడిక మృతి

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 08.** మంగళవారం రోజున ఉదయం ఎనిమిదిన్నర గంటల సమయంలో గెంట్యాల బసవయ్య తండ్రి పేరు రాజయ్య , వయసు 41 సంవత్సరాలు, పద్మశాలి , కూలి పని, బోర్ల%శీ% క్యాంపు గ్రామం బాన్సువాడ మండలం ప్రతిరోజు మాదిరిగానే కూలి పనులకు వెళ్లి వ్యవసాయ పొలంలో ఒడ్డు వరాలు చేస్తుండగా ప్రమాదవశాత్తున్న కాలుజారి పొలంలో పడిపోయి ముఖం బురదలో కూరుకుపోయి ఊపిరి ఆడక చనిపోయినాడు. మృతుని భార్య గంగమని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# నల్ల పోచమ్మకు బోనాలు సమర్పణ

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 08.** ఆషాఢ మాసం సందర్భంగ హైదరాబాద్ హెడ్ ఆఫీస్ నందు బోనం ఎత్తుకుని గ్రామదేవత పోచమ్మ ఆలయంలో బోనం సమర్పించిన. ఛైర్మెన్ కాసుల బాల్రాజ్ ఆషాఢ మాసం బోనాల పండుగలో పాల్గొన్న ఎం డి రాములు జనరల్ మేనేజర్ యూనుస్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# వైయస్సార్ కు ఘన నివాళి

నాగిరెడ్డిపేట్,జులై08(ప్రజాజ్యోతి): దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో దిగవంత నేతకు మండల కాంగ్రెస్ నాయకులు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి రాష్ట్టానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల మైనారిటీ సెల్ అద్యక్షులు ఇమామ్ సాబ్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గులాం హుస్సేన్, నాయకులు కిష్టపర్ ఫరూక్, మధు ,గణేష్, జీవరత్నం భీమయ్య,ఖలీమ్, హన్మండ్లు చంద్రం తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మైసమ్మ బోనాలు



**ఎల్లారెడ్డి జూలై- 8(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి పురపాలకలోని ఏడవ వార్డులో మంగళవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బురుజు మైసమ్మ అమ్మవారి బోనాల పండుగను భక్తి శ్రద్ధలతో, సాంప్రదాయ వైభవంతో శోభాయమానంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ భవనం ముందు ముదిరాజ్ జెండాను సంఘ నాయకులు గౌరవప్రదంగా ఆవిష్కరించారు. ఇది సంఘం ఐక్యతకు, సాంస్కృతిక వారసత్వానికి నిదర్శనంగా అన్నారు. అనంతరం పండుగలో భాగంగా, మహిళలు సాంప్రదాయ హంగులతో అలంకరించిన బోనాలను సిద్ధం చేసి, ఉపవాస దీక్షతో అమ్మవారికి భక్తి పూర్వకంగా. రంగురంగుల పుష్పాలతో, మైసమ్మ అమ్మవారి ప్రతిమను అలంకరించి, నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. డీజే సంగీతం, డప్పుల చప్పులతో, సాంప్రదాయ చప్పట్ల లయలతో వాతావరణం ఉత్సవమయంగా మారింది. యువత, పెద్దలు, చిన్నారులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ, సంఘం సభ్యుల సమైక్యతను, సాంస్కృతిక ఉత్సాహాన్ని చాటిచెప్పారు. ఈ బోనాల పండుగ ఎల్లారెడ్డి ప్రజల సాంప్రదాయ విలువలను, ఆధ్యాత్మిక భక్తిని ప్రతిబింబిస్తూ, సంఘం సభ్యుల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేసింది. ఈ వేడుక స్థానికులకు ఆనందం, సామరస్యం, సాంస్కృతిక గౌరవాన్ని అందించిన అద్భుత క్షణంగా నిలిచింది. కార్యక్రమంలో ముదిరాజ్ జిల్లా అధ్యక్షుడు బట్టు విట్టల్, ఎల్లారెడ్డి సంఘం అధ్యక్షుడు కోర్న నారాయణ, మాజీ పురపాలక ఛైర్మన్ సత్యనారాయణ, సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, సంఘం నాయకులు ప్యాలాల రాములు, కిష్టయ్య, సాయిలు, నర్సింలు, సత్యం, భూమయ్య, పోచయ్య, లక్ష్మణ్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

---

**నేడు సీతక్క జన్మదినం ప్రత్యేకం..**

# కమాండర్ టు క్యాబినెట్..

## మంత్రి సీతక్క ప్రస్థానం ఇదీ..



**గుమ్మడి లక్ష్మీనారాయణ, సామాజిక రచయిత ..**
**'అనంత యానం' పుస్తకం నుంచి..**

**రామారెడ్డి జూలై 8 (ప్రజా జ్యోతి)** ముప్పై ఆరేళ్ల క్రితం ఆదివాసుల సమస్యలను ఎదిరించడానికి అడవిబాట పట్టిన 'ఆమె' నేడు అధికార పక్షంలో ఒక ముఖ్యమైన పాలనాదీశురాలు. ప్రజా ప్రభుత్వంలో ఆమె తెలంగాణ కేబినెట్ మంత్రి. ఆమె ధనసరి అనసూయ అలియాస్ సీతక్క. 2023, డిసెంబర్ 7న మూడో శాసన సభలో కొలువుదీరిన ఆమె ఎల్. బి స్టేడియంలో హర్షద్వానాల మధ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. తెలంగాణ శాసనసభలోనే ఇప్పటివరకు సీతక్క తొలి ఆదివాసీ మంత్రి. ములుగు ప్రజలకే కాదు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు సీతక్కగా సుపరిచితమైన డాక్టర్ ధనసరి అనసూయ రాజకీయ రంగంలో అంచెలు అంచెలుగా ఎదుగుతూ 2023, డిసెంబర్ 14న అధికార కాంగ్రెస్ ప్రభుత్వంలో పంచాయతీరాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖా మంత్రిగా కొలువుదీరారు. డాక్టర్ అనసూయ నిరుపేద గిరిజన కుటుంబంలో పుట్టారు.. ఆదివాసీ కోయతెగకు చెందిన ఆమె ఉమ్మడి వరంగల్ జిల్లా ములుగు దగ్గరలోని జగ్గన్నగూడెం లో ధనసరి సమ్మక్క, సమ్మయ్య దంపతులకు 1971, జులై 9 న జన్మించింది. బాల్యం నుంచి బాగా చదుకోవాలని పట్టుదలతో బడికి వెళుతున్న సందర్భంలో ఆమెకు కొన్ని ఆటంకాలు వెంబడించాయి. తన 14 ఏళ్ళ వయసులోనే అన్నయ్య సాంబయ్య ను పోలీసులు అకారణంగా ఎన్ కౌంటర్ చేశారు. ఈ సంఘటనతో కలత చెందిన ఆమె ప్రజా వ్యతిరేక శక్తులను ఎదిరించడానికి 1988లో అడవి దారి పట్టింది. అప్పుడే ఆమె అడవిలో 'సీతక్క' గా మారింది. కొన్నాళ్ళ తర్వాత పోలీసుల చేతికి చిక్కి కొద్ది రోజులు జైలు జీవితం గడిపింది.

### జైలు నుండి విడుదలయ్యాక...!

ఇంటర్, డిగ్రీ దూరవిద్య ద్వారా పూర్తి చేసుకొని అప్పటి పరిస్థితులను బట్టి మళ్ళీ బుల్లెట్ పట్టింది. వార్ ఉద్యమంలో కమాండర్ స్థాయికి ఎదిగింది. తన సహచరుడు అయిన కొత్తగూడ మండలం మోకాళ్లపల్లికి చెందిన కామ్రేడ్ కుంజా రామును పెళ్లి చేసుకుంది. కుమారుడు సూర్య జన్మించాక అమ్మమ్మ ఇంట్లోనే పెట్టి ఉద్యమాన్ని, కుటుంబాన్ని వేరుగా చూసింది. 2001 లో బుల్లెట్ ను వీడి ప్రజా జీవితంలోకి ప్రవేశించింది. తన కుటుంబాన్ని చూసుకుంటూనే ప్రజా సమస్యల పరిష్కారానికి బ్యాలట్ వైపు మొగ్గు చూపింది. అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ములుగు (ఎస్టీ ) టికెట్ ను సీతక్క కు కేటాయించారు. రాజకీయ అనుభవం లేని కారణంగా తొలిసారిగా (2004) ఓడిపోయింది. 2009 లో తన నియోజకవర్గం లోని ప్రజలందరికి చేరువై తెలుగుదేశం పార్టీ నుండి ఎమ్మెల్యే గా గెలిచి ప్రతిపక్షంలోనూ ప్రజా పోరాటాన్ని కొనసాగించింది. తెలంగాణ అసెంబ్లీ లో ఆదివాసీల తరపున అటవీ హక్కులు, గూడేలలో అభివృద్ధి గురించి ప్రశ్నించే గొంతుకగా మారింది. మరోవైపు ఎల్. ఎల్. బి చదువు పూర్తి చేసుకుంది.

### 2014 లో మహాకూటమి నుండి..!

**ఓడిపోగా 2017 లో కాంగ్రెస్ పార్టీలో చేరినారు. అనంతరం సీతక్కకు ఏ.ఐ.సి. సి. అధ్యక్షురాలు సోనియా గాంధీ ఏ.ఐ. ఎన్. సి మహిళా కమిటీలో ప్రధాన కార్యదర్శిగా నియమించారు. తను రాజకీయ జీవితాన్ని అనుభవిస్తూ కూడా న్యాయ శాస్త్రంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ (ఎల్.ఎల్.ఎం) పూర్తి చేశారు. 2018 లో కాంగ్రెస్ నుంచి గెలిచినా ప్రతిపక్ష పాత్ర పోషించాల్సి వచ్చింది. మొక్కవోని దీక్ష లాగా తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ మరోపక్క ఉస్మానియా యూనివర్సిటీ నుండి పొలిటికల్ సైన్స్ లో "తెలంగాణకు గొత్తి కోయలు వలస రావడానికి గల సామాజిక అంతరాలు " అనే అంశం మీద పి. హెచ్. డి పట్టా పొందినారు. ఎమ్మెల్యే గా ఉంటూ డాక్టరేట్ పొందిన తొలి ఆదివాసీ మహిళ మరియు డాక్టర్ సీతక్కగా రికార్డ్ సొంతం చేసుకున్నారు. 2019 - 20 మధ్య కరోనా మహమ్మారికి కకావికలమైన ఆదివాసులు మంగపేట, వెంకటాపురం పరిధిలోని అడవిలో నిరాశ్రయులుగా మిగిలారు. బంధాలు, బంధుత్వాలు తెగిపోయిన పరిస్థితుల్లోనూ "నేనున్నా" నంటూ కాలినడక నడుస్తూ గోత్తికోయలను ఆదుకున్నది ఈ సీతమ్మ.**

### 2022, ఏప్రిల్ 28 న..!

మంగపేట మండలంలోని శనిగకుంట అనే ఆదివాసీ గ్రామంలో ఎరగడి వల్ల సుమారు 40 ఇళ్ళు దగ్ధం అయినవి. సర్వం కోల్పోయి నిలువ నీడలేని ఆదివాసులకు సీతక్క అండగా నిలిచింది. ఈ సంఘటనను తను సోషల్ మీడియాలో ప్రచారం చేయడంతో వారికి తగిన పునరావాస భాగ్యం కలిగింది. 2023 ఆగష్టు నెలలో కురిసిన భారీ వర్షాలకు ములుగు నియోజకవర్గం లోని ఏటూరునాగారం మండలం మల్యాల, కొండాయి, దొడ్ల తదితర ఆదివాసీ గ్రామాలు నీట మునిగినవి. అలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రతిపక్ష నాయకురాలి హొదాలోనూ పునరావాస సేవలు స్వశక్తితో అందించారు. ప్రభుత్వం నుండి ఆదివాసులకు ఎలాంటి సహాయం అందలేదు. తన నియోజక పరిధిలోని కొన్ని ఏజెన్సీ గ్రామాల్లోని పాఠశాలల విద్యార్థులకు నోట్ బుక్స్, స్టడీ మెటీరియల్, ఎగ్జామ్స్ మెటీరియల్ పంచి పెట్టారు. అక్కడి జనాలని కదిలిస్తే " మాతరం లో కాకతీయుల ఆరాచకాలపై తిరగబడ్డ వీరవనితలు సమ్మక్క సారక్కలను చూడలేదు కాని ప్రజా సమస్యలపై వీరోతంగా పోరాడుతూ నేడు తెలంగాణ సేవకురాలిగా నిలిచిన సీతక్కను చూడటం తమ అదృష్టంగా భావిస్తున్నాం' అనే మాటలు తరచుగా ఆదివాసులు, గిరిజనేతరుల తరపున విన్పించడం విశేషం. భవిష్యత్తులోనూ మరిన్ని సంక్షేమ కార్యక్రమాలతో యావత్తు తెలంగాణ ప్రజలకు సేవ చేస్తారని, ప్రత్యేకించి గిరిజనులు, బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కులకు భరోసా కల్పిస్తారని ఆశిద్దాం.






# తృటిలో తప్పిన ప్రమాదం

ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి   ఇందల్వాయి మండలంలోని చంద్రాయన్ పల్లి గ్రామం వద్ద 44 నెంబర్ జాతీయ రహదారిపై నిజామాబాద్ నుండి హైదరాబాద్ వైపు వెళ్లే మార్గంలో మంగళవారం సాయంత్రం  ముందు ప్రయాణిస్తున్న రెండు కార్లను వెనుక నుంచి వస్తున్న లారీ అదుపుతప్పి వేగంగా డీ కొట్టింది. దీంతో ముందు వెళ్తున్న కారు ముందున్న మరో కార్ ని ఢీకొట్టడంతో కార్లలో ప్రయాణిస్తున్న వారికి స్వల్ప గాయాలు అయ్యాయి. ప్రమాదానికి గురైన కారు తగలడంతో బైక్ పై ప్రయాణిస్తున్న కామారెడ్డి జిల్లా ఉత్తునూరు గ్రామానికి చెందిన దంపతులు రోడ్డు పక్కన పడిపోవడంతో వారికి కూడా గాయాలయ్యాయి. కార్లు లారీ రోడ్డుపై నిలిచిపోవడంతో ట్రాఫిక్ కి అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి కార్లను పక్కకు తొలగించి ట్రాఫిక్ క్లియర్ చేశారు.  గాయపడిన వారిని టోల్ ప్లాజా అంబులెన్స్ లో నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. లారీ డ్రైవర్ పరారీలో ఉన్నాడని, బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు.